క్లుప్తంగా

సహకార సంఘంలో రైతులకు ఈకేవైసీ తప్పనిసరి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని ఎస్ఎల్‌డీసీఓ రవిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీసీసీబీ అనుబంధంగా ఉన్న కాటూరు పీఏసీఎస్‌లో సభ్యత్వం ఉన్న వారు ఓటు హక్కు కొనసాగించుకోవడానికి ఈకేవైసీ చేసుకోవాలన్నారు. చేసుకున్న వారికి మాత్రమే రాబోవు ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుందని తెలిపారు.

మద్యం దుకాణాలు లేకున్నా.. మత్తు ఎక్కింది!

– విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు



మద్యంలో మత్తులో రోడ్డుపై పడి ఉన్న వ్యక్తి

బుచ్చినాయుడుకండ్రిగ: సాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నిబంధనల్లో భాగంగా మద్యం దుకాణాలు మూసి వేశారు. అయినా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగాయి. బుచ్చినాయుడుకండ్రిగలో మందు బాబులు మత్తులో జోగుతుండడం చూసిన పలువురు విస్మయం చెందారు. చాటుమాటుగా జరుగుతున్న మద్యం విక్రయాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

విద్యాసామగ్రి పంపిణీ



విద్యాసామగ్రి అందజేస్తున్న చెరుకు నరసింహనాయుడు

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం పూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి చెరుకు నరసింహనాయుడు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. అలాగే పదో తరగతిలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.4 వేలు, గణితం, తెలుగులో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.3 వేలు అందజేశారు.

విద్యార్థులకు భరోసాగా 'కెనరా విద్యాజ్యోతి'



మాట్లాడుతున్న కెనరా బ్యాంకు మేనేజర్ కుమార్

సత్యవేదు: ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువులకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో కెనరా విద్యా జ్యోతి పథకాన్ని తమ బ్యాంకు నిర్వహిస్తోందని కెనరా బ్యాంకు మేనేజర్ కుమార్ అన్నారు. గురువారం మదనంబేడు ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పేద విద్యార్థులను గుర్తించి, వారికి ఉపకార వేతనాలు అందించామన్నారు. పాఠశాలలోని ఆరు, ఏడు తరగతుల విద్యార్థులు నివేద, అమూల్యకు రూ 3వేలు వంతున, 8, 9, పదో తరగతి విద్యార్థులు స్నేహ, జ్ఞానసౌందర్య, కామేశ్వరికి రూ. 5 వేలు వంతున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. చినబాబు, కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ భరత్, శంకరయ్య, అప్రైజర్ వెంకటేశులు, వి.భాస్కరన్, కే.నాగరాజు, ఎం.గోపి పాల్గొన్నారు.

శాసనసభ స్పీకర్‌కు సాదర స్వాగతం



రేణిగుంట విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

రేణిగుంట: రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. ఆయనకు విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ శుభం భన్సల్, ఎస్పీ సుబ్బరాయుడు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో తిరుపతికి బయల్దేరి వెళ్లారు.

రికార్డులు సమర్పించండి

నారాయణవనం: సింగిల్ విండో(పీఏసీఎస్)లో సభ్యులు తగిన రికార్డులు సమర్పించి, తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని పీఏసీఎస్ సీఈఓ బాలసుబ్రమణ్యం, పర్సన్ ఇన్‌చార్జి నిరంజన్‌బాబు తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ నారాయణవనం వ్యవసాయ పరిమితి సంఘంలో సభ్యత్వాన్ని కలిగిన రైతుల వివరాలను ఆన్‌లైన్ కంప్యూటరీకరణ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు, రుణాలు పొందడానికి ఈకేవైసీ తప్పనిసరి అన్నారు. సభ్య రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, పాన్‌కార్డుల జెరాక్స్ కాపీలను పీఏసీఎస్ కార్యాలయంలో ఈనెల 31వ తేదీ లోపు అందజేయాలన్నారు.

మది నిండా.. తిరంగా జెండా

- వాడవాడలా స్వాతంత్ర్య సంబరాలు
- సందడిగా సాంస్కృతిక ప్రదర్శనలు
- బహుమతులు, ప్రోత్సాహకాల పంపిణీ
- విద్యార్థుల మానవహారం
- రేణిగుంట ఎయిర్‌పోర్టులో వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ



సత్యవేడులో గాంధీ విగ్రహం వద్ద విద్యార్థుల మానవహారం



జెండా వందనం చేస్తున్న శ్రీకాళహస్తి తహసీల్దార్ లక్ష్మీనారాయణ, సబ్ రిజిస్ట్రార్ కొండారెడ్డి, సబ్‌జైల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, రూరల్ సీఐ పరమేశ్వర్ నాయక్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, శ్రీకాళహస్తీశ్వరాలయంలో భరతమాతకు పూజలు చేస్తున్న ఈఓ ఎస్‌వీఎస్ఎన్ మూర్తి తదితరులు

ఆశ..శ్వాస..స్వాతంత్ర్యమే లక్ష్యంగా నిర్విరామ పోరాటం చేసిన సమరయోధులకు పలువురు నివాళులర్పించారు. నాడు మీరు చేసిన పోరాట ఫలితమే నేడు మేము స్వేచ్ఛా జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నామని గుర్తు చేసుకుంటూ.. వారి త్యాగాలను స్మరించుకున్నారు. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో గురువారం స్వాతంత్ర్య దిన వేడుకలు వైభవంగా జరిగాయి. పోలీసు కవాతు, స్కౌట్స్ అండ్ గైడ్స్..విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

శ్రీకాళహస్తి: పట్టణంలో గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ ఆఫీస్, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి న్యాయస్థానంలో 12వ జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్, శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో ఈఓ ఎస్‌వీఎస్ఎన్ మూర్తి జెండా ఆవిష్కరించారు. ఈఓ మూర్తి సీఆర్పీఎఫ్ గౌరవ వందనం స్వీకరించారు. పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్, సబ్ జైల్, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో కూడా స్వాతంత్ర్య దిన వేడుకలు జరిగాయి.

ఆకట్టుకున్న విన్యాసాలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో స్కౌట్ విద్యార్థులు పలు విన్యాసాలను చేశారు. జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, సరస్వతీ బాయ్, బాబుఅగ్రహారం,భాస్కర్‌పేట పురపాలక సంఘ పాఠశాలు, ప్రభుత్వ మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ జెండాకు వందనం చేసి, విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టార్లు వెంకటాద్రి, ధనుష్, మురళి, యోగనందం తదితరులు పాల్గొన్నారు.

నాటి పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛావాయువులు

నాటి పోరాటవీరుల నేటి స్వాతంత్ర్య స్వేచ్ఛావాయువులని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువా రం స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి, వడ్లతాంగల్ బాలాజీప్రసాద్‌రెడ్డి, చల్లా జయరామయ్య, పసల కృష్ణయ్య, కంతా ఉదయ్, మున్నా రాయల్, శ రవణకుమార్, గరికపాటి చంద్ర, సురేష్, గణేష్, ఫ జిల్, శేఖర్, రమణయ్య, శ్రీనివాసులు, రమేష్, రా మమూర్తి, గంగిరెడ్డి, షర్మిలతాగూర్, సూర్య, రాజా, ప్రసాద్, సుధీర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తెయ్యనాయుడు, భేరివారి మండపం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంపూర్ణమ్మ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ రఫీఖాన్, జెడ్పీటీసీ సభ్యుడు వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ జెండా వందనం చేశారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలంలోని వాడవాడలా గురువారం జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎండీడీఓ గిడ్డయ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భార్గవి, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీరామశ్రీనివాసులు, అంజిమేడు, పాతవీరాపురం, ఎండీపుత్తూరు సచివాలయాల వద్ద సర్పంచ్‌లు మోహన్ రెడ్డి, మంజుల, మోహనప్రియ జెండా ఎగురవేశారు. బండారుపల్లి, కోబాక, కుక్కలగుంట అమృత్ సరోవర్‌ల వద్ద ఏపీఓ దేవరి, పాపానాయుడుపేటలో రాస్ మత్తు బానిసల పునరావాస కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేసి, ర్యాలీలు నిర్వహించారు. ఇటీవల జరిగిన బాలోత్సవంలో విజేతలకు రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ సంస్థ వ్యవస్థాపకుడు నాగార్జున జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

రేణిగుంటలో..

రేణిగుంట: స్వాతంత్ర దిన సంబరాలు గురువారం ఘనంగా జరిగాయి. రేణిగుంట ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. రేణిగుంట డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ వెంకటాద్రి, అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శరత్‌చంద్ర, గాజులమండ్యం పోలీస్ స్టేషన్‌లో సీఐ మురళీకృష్ణ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు, ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంలో జోనల్ మేనేజర్ చంద్రశేఖర్, ఎమ్మార్సీలో ఎంఈఓలు ఇందిరాదేవి, రంగనాథ్, కరకంబాడి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి యూసుఫ్‌ఖాన్ జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. రేణిగుంట విమానాశ్రయంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ మన్యం శ్రీనివాసులు ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని వెదుళ్లచెరువు ఎస్టీ కాలనీలో జరిగిన సంబరాల్లో ఆశా సంస్థ అధ్యక్షుడు జూలియస్‌రాజు పాల్గొన్నారు. రేణిగుంట డాక్టర్ బషీర్స్ తపస్య స్కూల్‌లో విద్యాసంస్థల అధినేత విక్రమ్‌శాలి, డైరెక్టర్ అనూష నేతృత్వంలో సంబరాలు జరిగాయి. మండలంలోని కరకంబాడి అమరరాజా విద్యాలయంలో అమర ఆస్పత్రి ఎండీ డాక్టర్ రమాదేవి గౌరినేని పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. రేణిగుంట బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శి జబ్బార్ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. జనార్దన్, ఓ వెంకటరమణ, విష్ణువర్ధనం, ప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ జెండా రెపరెపలు

సత్యవేడు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ వి.ప్రతిమ జాతీయ జెండా ఎగుర వేశారు. సత్యవేడు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గృహాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కే.రవి, సీఐ మురళి, బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం భారతి, డాక్టర్ సురేష్, బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జయప్రసాద్‌రావు జెండా ఆవిష్కరించారు.

బుచ్చినాయుడు కండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, డీటీ చంద్రబాబునాయుడు, ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు ప్రతిమ, ఎంపీపీ సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ సాయిలహరి, ఎమ్మార్సీలో ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ నారాయణమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే గ్రామ సచివాలయాలు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకున్నారు. కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల సాహస విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

నాగలాపురం: మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఎంపీపీ సింధూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చిన్నదొరై సుధా, వైఎస్సార్ సీపీ నాయకుడు శ్యామ్, జెడ్పీటీసీ సభ్యురాలు సుమతి, వైస్ ఎంపీపీ కుమారి, ఎంపీడీఓ పీఎంకె బాబు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిన్నదొరై సుధ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కార్యదర్శి నాగరత్నమ్మ పాల్గొన్నారు. పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐ రవి జెండా ఆవిష్కరించారు.

యువశక్తి దేశానికి ఉత్తేజం

నారాయణవనం: యువశక్తి దేశానికి ఉత్తేజమని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలల చైర్మన్ డాక్టర్ అశోకరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పాఠశాలు, కళాశాలలు, కార్యాలయాల్లో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఉపాధి హామీ కూలీలు కొండలచెరువు అటవీ ప్రాంతంలో జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జయరాములు జెండా ఆవిష్కరించారు. సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో అశోకరాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేశారు. కళాశాల డైరెక్టర్ సుబ్బరాజి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు



ఎంజీఎంలో..



జెండా వందనం చేస్తున్న ఎంపీపీ సంపూర్ణమ్మ



ఏర్పేడు: జెండా ఎగువేస్తున్న సర్పంచ్ మోహనప్రియ



అంజిమేడులో .. సర్పంచ్ మోహన్‌రెడ్డి



ఏర్పేడు: ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నాగార్జున



ఏర్పేడు: అమృత్ సరోవర్ వద్ద జెండా వందనం



రేణిగుంట: ఎంపీడీఓ కార్యాలయంలో..



కరకంబాడిలో..



రేణిగుంట: వేషధారణలో విద్యార్థులు



సత్యవేడులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ప్రతిమ

సేవకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేశారు. వారి సేవలను అభినందించారు.

– సాక్షి న్యూస్ నెట్‌వర్క్



కలెకర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న నారాయణవనం సీఐ భాస్కర్ నాయక్, బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ వెంకటనరసింహం, బుచ్చినాయుడు కండ్రిగ హౌసింగ్ ఏఈ సుబ్రమణ్యం



విన్యాసాలు చేస్తున్న స్కౌట్ విద్యార్థులు



బుచ్చినాయుడుకండ్రిగ : కల్లివెట్టులో విద్యార్థినుల సాహస విన్యాసాలు



150 అడుగుల జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ జయరాములు



బుచ్చినాయుడుకండ్రిగ: జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు ప్రతిమ, ఎంపీపీ సుబ్బలక్ష్మి



జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ చిన్నదొరై సుధా



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సింధూ



జెండా వందనం చేస్తున్న జడ్జి శ్రీనివాస్

వైభవంగా రథోత్సవం

నారాయణవనం: స్థానిక టీటీడీ అనుబంధ ఆలయమైన భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో నిత్యపూజా కైంకర్యాలు చేశారు. 10 గంటలకు భద్రకాళి సమేత వీరభద్రస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించి, దూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం స్వామివారికి రథోత్సవాన్ని నిర్వహించారు. రథం లేకపోవడంతో సర్వభూపాల వాహనంలో ఉత్సవర్లను కొలువుదీర్చి ఊరేగించారు. సాయంత్రం 7.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో వీరభద్రునికి ఆర్జిత కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు తీర్థ ప్రసాదాలు, వస్త్ర బహుమానాన్ని అందజేశారు.



ఊరేగుతున్న వీరభద్రస్వామి

స్థానిక టీటీడీ ఆలయాల ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయాధికారి నాగరాజులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం వసంతోత్సతం, రాత్రి అశ్వవాహన సేవ నిర్వహించనున్నట్లు నాగరాజు తెలిపారు.

ముక్కంటి సేవలో మెఘా సంస్థ సీఎండీ సుధారెడ్డి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని గురువారం మెఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సీఎండీ సుధారెడ్డి దర్శించుకున్నారు. వీరు గతంలో ఆలయంలోని కాలభైరవస్వామి సన్నిధిలో బంగారు తాపడానికి నిధులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆమెకు ఆలయాధికారులు, పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో వేదపండితులు ఆమెను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.



పూజల్లో పాల్గొన్న సుధారెడ్డి

ఘనంగా కేవీకే స్వర్ణోత్సవాలు



కరకంబాడి రాస్ కేవీకేలో స్వర్ణోత్సవ టార్చ్ ర్యాలీ

రేణిగుంట: దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా న్యూఢిల్లీ భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆదేశానుసారం మండలంలోని కరకంబాడి వనస్థలిలోని రాస్–కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కేవీకేలో ఆ కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, వ్యవసాయ విద్యార్థులు 'గోల్డెన్ టార్చ్ ర్యాలీ' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు గత 50 ఏళ్లలో కేవీకేల పాత్ర, రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరించారు. ప్రత్యేకంగా రాస్ కేవీకే తరఫున తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో రైతుల అభ్యుదయానికి చేపట్టిన వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను గురించి వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు పద్మజ, సుధాకర్, దివ్య, రాముకుమార్, అనుషా, రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

వరదయ్యపాళ్యం: పరిసరాలు శుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని క్లీన్ మై విలేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రెహనాస్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని మోపూరుపల్లె పాఠశాలలో రియల్ చారిటబల్ ట్రస్టు, అపోలో టైర్స్ ఫౌండేషన్ వారు సంయుక్త స్వాతంత్ర దిన వేడుకలు నిర్వహించారు. అనంతరం క్లీన్ మై విలేజ్ కార్యక్రమం గురించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తొలుత జెండా వందనం స్వీకరించి పిల్లలకు బహుమతులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనుంజయలు, క్లీన్ విలేజ్ ప్రతినిధి శ్యామ్, పాఠశాల హెచ్ఎం ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మోపురుపల్లె పాఠశాలలో క్లీన్ మై విలేజ్ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

అందరి సహకారంతో అభివృద్ధి

నారాయణవనం: అందరి సహకారంతో అభివృద్ధి సాధిద్దామని పంచాయతీ ఈఓ షణ్ముగం అన్నారు. గురువారం జెండా ఆవిష్కరణ అనంతరం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడితే గ్రామ పంచాయతీ అభివృద్ధిని సాధించినట్లవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే గ్రాంట్లను నిబంధనల మేరకే ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పారు. పంచాయతీకి ప్రత్యక్షంగా వచ్చే పన్నులను, ఫీజులను బాధ్యతగా అందరూ సకాలంలో చెల్లిస్తే అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పారదర్శకతను పాటిస్తే, అభివృద్ధి చెందినట్లేనన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఈఓ షణ్ముగం